**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 2 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


## రౌడీ షీట్ ఓపెన్

**జమ్మికుంట, అక్టోబర్ 01( మన వార్త ప్రతినిధి):** విధులకు ఆటంకం కలిగిస్తూ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం విలాసాగర్ గ్రామానికీ చెందిన రాసపల్లి తిరుపతి అనే వ్యక్తి సెప్టెంబర్ 30 న బ్లూ కోర్ట్ సిబ్బంది పై తిరగబడి విధులకు ఆటంకం కలిగించినందుకు తిరుపతి పై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు పేర్కొన్నారు.ఎవరైనా అక్రమముగా ఇసుక రవాణా చేసేవారు, పోలీస్ వారిపై ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, తిరగబడినా వారిపై కూడా చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## తెలంగాణకు కేంద్రం వరద సాయం

### ప్రధాని మోడీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి



**మన వార్త** వర్షాకాలం సమయంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడంతో వరదలు సంభవించాయి. దీంతో చాలా రాష్ట్రాల్లో ప్రాణ నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం జరిగింది.దీంతో కేంద్ర బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. వరద కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి వరద ప్రభావిత ప్రాంతాల సమాచారాన్ని తీసుకున్నాయి. అనంతరం వరదల కారణంగా నష్టం జరిగిన 14 రాష్ట్రాలకు (ఈ రోజు అక్టోబర్ 2 మంగళవారం సాయంత్ర) కేంద్రం వరద సాయం నిధులు విడుదల చేసింది.మొత్తం రూ.5,858 కోట్లు విడుదల కాగా.. ఇందులో ఏపీకి రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రభావితమైన రాష్ట్రాలకు వారి తిరుగులేని మద్దతుగా నిలవడం కోసం తెలంగాణ రాష్ట్రానికి ?416.80 కోట్లు విడుదల చేయడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా.. 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు సకాలంలో నిధులు విడుదల చేయడం వల్ల పునరావాస ప్రయత్నాలను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సామగ్రి బాధిత వర్గాలకు వేగంగా చేరేలా చూస్తుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

## ఆసరా పెన్షన్ల కోసం

### ఆశగా ఎదురు చూస్తున్న పెన్షన్ దారులు




**మన వార్త** ఒకటో తారీకు వచ్చిందంటే చాలు..ఆసరా పెన్షన్ల కోసం ఆశగా ఎదురు చూస్తుంటారు. ఇక ప్రతి నెలా పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ దారులకు అవస్థలు మాత్రం తప్పడం లేదు.పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో.. పింఛన్ కోసం వచ్చే వయసు పైబడిన బామ్మలు, తాతయ్యలు, అంగవైకల్యం కలిగిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెన్షన్ల కోసం ఉదయం నుంచే పోస్ట్ ఆఫీస్ ముందు క్యూ కడుతున్నారు. ఉదయం సమయంలో తెరుచుకోవాల్సిన పోస్ట్ ఆఫీస్ తలుపులు ఇష్టారీతిన తెరుచుకుంటున్నాయి.పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో..ఆఫీస్ ఎప్పుడు తెరుచుకుంటుందో, అసలు తెరుచుకుంటుందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని పింఛన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భీంగల్ మండలం బడా భీంగల్ పోస్టాఫీస్ ముందు ఉదయం 8 గంటల నుంచే పింఛన్ దారులు క్యూ కట్టారు. మిట్ట మధ్యాహ్నం అవుతున్నా పోస్ట్ ఆఫీస్ తెరుచుకోకపోవడంతో పింఛన్ దారులు పడిగాపులు కాచి నీరసించిపోయారు. ప్రతినెలా ఇదే తంతు కొనసాగుతోందని, ఎప్పుడొస్తారో, ఎప్పుడు పింఛన్లు ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొందని పింఛన్ దారులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పరిస్థితిని చక్కదిద్దాలని పెన్షన్ దారులు డిమాండ్ చేస్తున్నారు.

### కొనసాగుతున్న తెలంగాణ సీఎం రేవంత్

## ఢిల్లీ టూర్



**మన వార్త** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఢిల్లీలో పలువురు కాంగ్రెస్ పెద్దలను కలవనున్నారు. కాసేపటి క్రితం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో సమావేశం ముగిసింది.అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన ఖర్గేను సీఎం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై చర్యలు జరిపినట్లు సమాచారం.

## హోంగార్డు గోపాల్ ను

### పరామర్శించిన హరీష్ రావు




**మన వార్త** సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో కూల్చివేతలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హోంగార్డ్ గోపాల్ ను మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు.ప్రమాదం జరిగి హోంగార్డు గాయపడితే ఒక్క పోలీస్ ఉన్నతాధికారి కూడా పరామర్శించలేదన్నారు.ప్రమాదకరమైన డిటోనెటర్లతో పేలుళ్లు చేసినప్పుడు కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతోనే గోపాల్ ప్రమాదానికి గురయ్యాడన్నారు. ప్రమాదానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం వైద్య ఖర్చులు భరించడం లేదన్నారు. ప్రభుత్వం నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని హోంగార్డు గోపాల్ కుటుంబ సభ్యులు హరీష్ రావు దృష్టికి తీసుకు వెళ్లారు. గోపాల్ ను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఉన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మంత్రులకు వినతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





**మంచిర్యాల్ అక్టోబర్ 01 (మన వార్త ప్రతినిధి )**చెన్నూరు నియోజకవర్గం లో ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటి మరమ్మత్తులు తోపాటు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీతక్కకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం హైదరాబాదులో వినతి పత్రాలు సమర్పించారు. మంత్రులను వేరువేరుగా కలిసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మంత్రులతో నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి గురించి వివరించారు. గ్రామాలలో పట్టణాలలో పూర్తిగా రోడ్లు కోతకు గురయ్యాయని తెలిపారు. దీనితో నియోజకవర్గ ప్రజలకు ప్రయాణ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాను ఇటీవల నియోజకవర్గంలో పర్యటించినప్పుడు రోడ్ల పరిస్థితిని వివరించడంతోపాటు వెంటనే మరమ్మతులు చేయాలని నూతన రోడ్లు నిర్మించాలని కోరారని తెలిపారు. స్పందించినటువంటి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి నుండి 51 కోట్లు మంజూరు చేయగా పంచాయతి రాజ్ శాఖ నుండి సీతక్క 21 కోట్లు మంజూరు చేశారు. రోడ్ల మరమ్మతులు నూతన నిర్మాణానికి 82 కోట్లు మంజూరు చేయడం పట్ల మా ఎమ్మెల్యే వెంకటస్వామి వారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలలో మమేకమై పనిచేయడమే తన ఎజెండా అని చెప్పారు. త్వరలోనే రోడ్లు మరమ్మతులు ప్రారంభిస్తామని నూతన రోడ్లకు శంకుస్థాపన చేస్తానని తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలో అన్ని శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సినటువంటి కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళికలను అధికారులకు వివరించానన్నారు. చెన్నూరు నియోజక వర్గాన్ని రాష్ట్రంలో తిరుగులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు.

## సీఎంఆర్ మింగిన మిల్లర్లు...!






**మన వార్త** ఖమ్మం జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పక్కదారి పట్టింది. గతేడాది వానాకాలంలో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు, బియ్యం తిరిగి ఇవ్వకుండా తిప్పలు పెడుతున్నారు. ఇటీవల జిల్లాలో హైదరాబాద్ సివిల్ సప్లైస్ టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో మిల్లర్ల బాగోతాలు బయటపడ్డాయి. కొణిజర్ల మండలం లాలాపురంలోని ఎస్ఏఆర్ మిల్లులో చేసిన తనిఖీల్లో రూ .65 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టిందని తేల్చారు. దీంతో 25శాతం పెనాల్టీతో రూ.82 కోట్లు కట్టాలని అధికారులు ఆదేశించారు. దీంతోపాటు మిల్లు ఓనర్ పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేశారు.మరో రెండు మిల్లులు గడువు కావాలంటూ కోర్టును ఆశ్రయించాయి. ఇంకో రెండు మిల్లులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ స్థానంలో ఒక మిల్లు కోటి రూపాయలు, మరొక మిల్లు రూ.50 లక్షలు చెల్లించినట్లు సమాచారం. రూ. కోటి చెల్లించిన ఓనర్ మరో రూ. 8 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఇంకో మిల్లు యజమాని రూ. 3 కోట్లు కట్టాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.మంత్రి తుమ్మల సీరియస్...జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీరియస్ అయ్యారు. అధికారుల అలసత్వం, మిల్లర్ల ఇష్టారాజ్యంతో రూ. కోట్లాది విలువైన ధాన్యం అక్రమార్కుల చేతిలోకి వెళ్లడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ ను జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపుపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.ప్రత్యేక అధికారులతో లోతైన విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిల్లర్లు అక్రమాలకు పాల్పడ్డారని, దీనిలో బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా రూల్స్ కచ్చితంగా పాటించాలని స్పష్టంచేశారు. పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ నమోదు చేయాలని కలెక్టర్ కు సూచించారు.

## అనునిత్యం ప్రజలకు అందుబాటులో అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,01,(మన వార్త)**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు,నాయకులు, అభిమానులు,కార్యకర్తలు,సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కలిసి పలు ఆహ్వానపత్రిక, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,01(మన వార్త)**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 125 - గాజులరామారం డివిజన్ కైసర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీ లకు చెందిన బుట్టి, సంపూర్ణల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బుట్టి తండ్రి జోషెడ్ (రూ.50,000/-), సంపూర్ణ భర్త పి. వెంకటేశ్వర రెడ్డి (1,10,000/-) లకు మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రమణ మూర్తి శేష జీవితం సుఖ:మయంగాసాగాలి: టీపీసీసీ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 1( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం సింగరేణి సంస్థలో సుధీర్ఘ కాలం పనిచేసి సివిల్ డిపార్ట్మెంట్ లో సీనియర్ వర్క్ ఇన్స్పెక్టర్ గా పదవీ విరమణ చేసిన ఎస్వి రమణ మూర్తి గారి శేష జీవితం సంతోషంగా సాగాలని నాగా సీతారాములు అన్నారు. రమణ మూర్తి గారి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసిన, వారి సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆయన కోరారు.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సర్వీసెస్



**వేములవాడ, అక్టోబర్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ సర్వీసెస్ డి కృష్ణ ప్రసాద్ రాజన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణ మండపం వేదోక్త ఆశీర్వచనము చేసినారు ,ఆలయ ఏఈవో బ్రహ్మన్న గారి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏ ఈ ఓ గజ్వేల్ రమేష్ బాబు పర్యవేక్షకులు తిరుపతిరావు గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**ఇల్లంతకుంట,అక్టోబర్ 01 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు.)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబరంగా జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు జాన్ థామస్,మీనా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక..




**జమ్మికుంట,అక్టోబర్ 01( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 10 వ తరగతి విద్యార్థి గోపీచంద్ మూడు నుండి 5వ తేది వరకు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి హాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సీ హెచ్ లచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గోపీచంద్ ను పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య, ఎస్ వి పి రామ్ సింగ్, పీ డి జగదీష్, పీ ఈ టి సుమన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**వేములవాడ అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ,కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలునిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పాటలతో విద్యార్థులు, టీచర్లు బతుకమ్మ ఆడారు మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులలో తీసుకురావడానికి బతుకమ్మ పండుగ ఎంతగానో ఉపయోగపడుతుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు అలాగే బతుకమ్మ పండుగ యొక్క గొప్పతనం గురించి టీచర్లు విద్యార్థులకు అర్థం చేయించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థులు ఎంపిక



**గంభీరావుపేట అక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 17 బాల బాలికల సెలక్షన్స్ కరీంనగర్ జిల్లాలోని ఆల్ ఫోర్స్ సెయింట్ జాన్స్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి విద్యార్థులు కే.అక్షయ టెన్త్ క్లాస్, పి. రామకిరణ్ టెన్త్ క్లాస్,వి. శ్రీహర్షిని నైన్త్ క్లాస్, పి స్వాతి నైన్త్ క్లాస్, కే లక్ష్మీ సందీప్ నైన్త్ క్లాస్ రాష్ట్రస్థాయి పోటీలకు సెలక్ట్ కావడం జరిగింది. సెలెక్ట్ కాబడిన విద్యార్థులు అక్టోబర్ 3 నుంచి 5 వరకు నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులను మరియు కొత్తపల్లి పాఠశాలలో పిడి గా పనిచేస్తున్న భాను అభినందించడం జరిగింది.

## అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



**గంభీరావుపేట అక్టోబరు 1 మన వార్త ప్రతినిధి**
మా అనాథ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వాహకులు మల్లు ,గారి నరసయ్య గౌడ్ ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులందరినీ శాలువాలతో సన్మానించారు. వృద్ధులందరికీ అంతర్జాతీయ వయోవృద్ధుల శుభాకాంక్షలు తెలిపారు. అంతిమ శ్వాసలో కూడా ఆనందానికి లోటు లేకుండా అన్ని సేవలు అందిస్తూ మా అనాథ వృద్ధాశ్రమమును గత 18 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా నడుపుతున్న మల్లు గారి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ కారణాలు ఎంత బలమైనవి అయినా కన్నవారిని దూరం చేసుకోవడం మన జన్మకు పరిహారం లేని పాపంగా మారుతుంది అన్నారు. వారి శ్రమతో తమకన్నా ఎత్తుగా పెంచితే ఉన్న ఆస్తిని ఉడ్చి ఉన్నతంగా ఎదిగితే వారికి తోడు నీడ అవసరమైన వృద్ధులను ఒంటరి వదిలివేయడం మన మూర?త్వం అన్నారు.

## కుల పెద్దల సమక్షంలోప్రేమ వివాహం చేసిన కల్వకుర్తి సిఐ నాగార్జున



**అక్టోబర్ 1. మన వార్త కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణంలోని రమ్య హాస్పిటల్ లో పనిచేస్తున్న ఇద్దరు ఇస్లావత్ తిరుపతి గుమ్మకొండ శిరీషగతమూడుసంవత్సరాలుప్రేమించుకున్నారు. అబ్బాయి తిరుపతి అమ్మాయి శిరీష ప్రేమనునిరాకరించడంతో గుమ్మకొండ శిరీష కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఇస్లావత్ తిరుపతి మీద ఫిర్యాదు చేసింది. అమ్మాయికి న్యాయం జరిగే విధంగా కల్వకుర్తి సి ఐ నాగార్జున, కల్వకుర్తి ఎస్ ఐ మాధవ రెడ్డి అబ్బాయిని అమ్మాయి. వారి కుటుంబ సభ్యులను పిలిపించి ఇరు కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి సీఐ నాగార్జున మాట్లాడుతూ ప్రేమలో కుల మత అను తారతమ్యాలు ఉండవని ప్రేమ కు కులం అనేది అడ్డు రాదని ఈ దేశంలో ఎవ్వర్నీ ఎవరైనా ప్రేమించుకునే హక్కు ఉందని. దీనికి చావు ఒకటే పరిష్కారం కాదని ఇస్లామత్ తిరుపతి. గుమ్మకొండ శిరీష ఇద్దరికీ ధైర్యం చెప్పి మీరు బాగుంటే మీ భవిష్యత్తు బాగుంటుందని మీరు బాగుంటేనే మీ కుటుంబ సభ్యులు బాగుంటారని. అబ్బాయి అమ్మాయికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి మీరు ఒకరికి ఒకరు ఇష్టపడ్డారు మీరు కలిసిమెలిసి ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే చట్టం దృష్టికి తీసుకురావాలని మీకు న్యాయం తప్పక జరుగుతుందని ఎలాంటి అవసరం ఉన్న అన్ని విధాలా ఆదుకుంటాం అని నచ్చజెప్పి ఇరు వర్గాల కుటుంబ సభ్యుల మధ్య అలాగే కుల సంఘాల పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకొచ్చి కుల పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం చేసిన సీ ఐ నాగార్జున. ఎస్ఐ మాధవ రెడ్డి. ఇరు వర్గాల కుటుంబ సభ్యులు కుల పెద్దలు సీఐ. ఎస్ఐలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధికి చర్యలు: దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



**-వేములవాడ అభివృద్ధికి పకడ్బందీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన.....**
**-మొదటి దశలో 70 కోట్ల నిధులతో ప్రధాన ఆలయ విస్తరణకు శ్రీకారం.....**
**భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు కృషి....**

**వేములవాడ, అక్టోబర్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై రివ్యూ నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ,ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ విస్తరణ,అభివృద్ధి, సుందరీకరణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వేములవాడ ఆలయాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, చేపట్టే పనులు,వాటి స్థితిగతులు తదితరులు అంశాల పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కు వివరించారు. వేములవాడ కు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు, కరీంనగర్ లోయర్ మ్యానేర్ డాం, ఎలగందుల ఫోర్ట్, అనంత సాగర్ వాటర్ ఫాల్స్, రామడుగు కోట మొదలగు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం అందించే ప్రతిపాదనలు ప్రస్తుత,భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకంలో వేములవాడ దేవాలయం ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులను సైతం సమర్థవంతంగా వినియోగించుకుంటూ వేములవాడ పట్టణ ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సమావేశం లో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి,ఆలయ అధికారులు, అర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారయణ మూర్తి, ఆలయ పూజారులు. తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాధి కారిని కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



**అక్టోబర్ : 1ఇల్లందకుంట (మన వార్త ప్రతినిధి)**
ఇల్లందకుంట మండల కేంద్రానికి నూతనంగా వచ్చినటువంటి మండల విద్యాధికారి రాములు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడిశాల పరమేష్ , గంగారపు మహేష్ ,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**గంభరావుపేటఅక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ పాక.ధర్మపురిమరియు మహిళా సాధికారత కోఆర్డినేటర్ వి. వాణి ఆధ్వర్యంలో ఈరోజు అనగా తేదీ.:-01.10.2024 మంగళవారం రోజున నిర్వహించారు ఉదయం నుండే విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మల ను అందంగా పేర్చి అలంకరించారు. ప్రిన్సిపాల్ కొబ్బరికాయ కొట్టి ఆటపాటలు ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అద్భుతమైన పూల పండుగ తెలంగాణ బతుకమ్మపండుగని తెలంగాణ సంస్కృతి, ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ప్రకృతికి ప్రజలకు మధ్య ఉన్న సంబంధాల గురించి తెలియజేసే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని తెలంగాణ ఆడపడుచులంతా కొలిచి, పూజించి,నిమజ్జనం చేసే పండుగ బతుకమ్మ పండుగ ని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి ప్రభాకర్, అధ్యాపకులు డాక్టర్ వై ఆంజనేయులు డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్ శ్రావణ్ , డాక్టర్ కె వి బిక్షమయ్య, బి శ్రీనివాస్, మనోహర్,సుచరణ్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ లక్ష్మి,లావణ్య, కవిత, జ్యోతి, భార్గవి,దీపిక,మహేష్, సదానందం, జహంగీర్, నదీమ్ రాములు, జగన్నాథం, తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆచార సంప్రదాయాలతో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**గజ్వేల్ అక్టోబర్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం విద్యార్థులు , ఉపాధ్యాయులు, సాంప్రదాయ దుస్తులను ధరించి తంగేడు, గునుగు, బంతి, చామంతి తామర, పసుపు రంగు పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరీదేవిని పూజించి ఆటపాటలతో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఈఓ సునీత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారన్నారు. తెలంగాణలో తొమ్మిది రోజులతో పాటు ఆడపడుచులు అంతా కలసి సందర్భంగా జరుపుకునే పండుగ జరుపుకుంటారన్నారు. బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పి గొప్ప పండుగన్నారు. పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగగా అమావాస్య రోజు ఎంగిలి పూలతో ప్రారంభమవుతుందన్నారు. తొమ్మిది రోజులు ఆటపాటలతో సాగి సద్దుల బతుకమ్మ రోజున గౌరమ్మను సాగనంపడంతో బతుకమ్మ పండుగ ముగుస్తుందన్నారు. ప్రతిరోజు ఆడపడుచులు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పళ్లెంలో తెచ్చిన తిను పదార్థాలను ఇచ్చి పుచ్చుకుంటారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయిలో నిర్వహించడం వల్ల విద్యార్థులకు చిన్నతనము నుండే మన సంస్కృతి సాంప్రదాయాలను పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి, డైరెక్టర్ థామస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ విజయపాల్ రెడ్డి, రాయప్ప, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ కొనాయిపల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**వేములవాడ అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాయిపల్లి నందు ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో వేడుకలకు హాజరై ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను పండుగలను వాటి విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, లక్ష్మణ్ ,శ్రీనివాస్, రామస్వామి,మహేష్ , నీరజ కవితా రాణి, సుజాత,పరశురాములు, చక్రపాణి ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చాలి



**కమలాపూర్ అక్టోబర్ 01(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీని గ్రేడ్ 3 మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయుటకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి అదే విదంగా మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్ కి వినతి పత్రాలు సమర్పించారు ఈ విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకువాలని అభిప్రాయం వ్యక్తం చేసారు కమలాపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చుటకు ప్రణవ్ బాబు కృషి చేయాలని కోరనైనది ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ గుండపు చరణ్ పటేల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్ మౌటం కుమారస్వామి కంభంపాటి ప్రసాద్ బాలాపురి కనక రత్నం బొల్లం రాజిరెడ్డి విష్ణుదాసు వంశీధర్ రావు పోడేటి బిక్షపతి శనిగరం రమేష్ మోడెం శివ రెక్కల నారాయణరెడ్డి గొట్టే రవి గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


## డీఎస్సీ ఫలితాలలో పిడిచేడ్ గ్రామవాసి రేణుక ఉత్తీర్ణత



**-పిడిచెడ్ గ్రామస్తుల హర్షం...**

**గజ్వేల్ అక్టోబర్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** డీఎస్సీ-2024 ఫలితాల్లో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామనికి చెందిన నర్సింలు కుమార్తె రేణుక జిల్లా స్థాయిలో ఎస్జిటి విభాగం ర్యాంక్ లో ఉత్తీర్ణత పొంది ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించినందుకు కుటుంబ బంధు మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గజ్వేల్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు పంగ మోహన్ బాబు ఈ ప్రతిభ రేపటి తరం పిల్లలను విద్యావంతులను, ఉద్యోగస్థులను తయారు చేసే దిశగా ముందుకు సాగాలని కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గండ్రగొడ్లపల్లి బిటిరోడ్ ప్రారంభోత్సం : ఎమ్మెల్యే పాయం



**(బూర్గంపాడు /మనవార్త, 1,అక్టోబర్ 24)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి పంచాయతీలోగల గండ్రగొడ్లపల్లి గ్రామానికి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎన్నికల ముందు ఈ గ్రామాన్ని సందర్శించి చాలా వెనుకబడిన గ్రామంగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్న హామీని బీటీ రోడ్ మంజూరు చేసి నేడు ప్రారంభం చేసినందుకు గండ్రగొడ్లపల్లి గ్రామప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామానికి సంబంధించి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలనికోరగా కాంగ్రెస్ ప్రభుత్వం పినపాక నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయబోతుందని అందులో కొన్ని గండ్రగొడ్లపల్లి గ్రామానికి కేటాయిస్తానని గ్రామ ప్రజలకు మరోహామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బర్ల అచ్చయ్య, దినసరుపు లక్ష్మీనారాయణరెడ్డి, మరియు గ్రామస్తులు కనుకు మోహన్ రావు,కనుకు చిన్న ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చందు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, అక్టోబర్ 1( మన వార్త):** బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జహీరాబాద్ పురపాలక సంఘం మాజీ చైర్మన్ భర్త ముత్యాల చందు భౌతికకాయానికి ఎమ్మెల్యే కె మాణిక్ రావు నివాళులు అర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్యాల చందు సోమవారం మరణించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులతో పాటు, మిత్రులు, శ్రేయోభిలాషులు చందు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్, మోహియోద్దిన్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, తులసి దాస్ గుప్తా, కలీం, బరూర్ దత్తత్రి, పాండు, అలీమ్, నరేష్ రెడ్డి తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడుతే పుట్టగతులుండవు



**-దమ్ముంటే మల్లన్నసాగర్ నిర్వాసితుల మిగిలిన సమస్యలన్నీ పరిష్కరించండి....**

**-గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్...**

**గజ్వేల్ అక్టోబర్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు లేవనెత్తుతున్న కేటీఆర్, హరీష్ రావు మీద అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు లేకుండా చేస్తున్నారని గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మైనంపల్లి మీడియాలో ప్రాతినిధ్యం కోసమే నోటికి ఏది వస్తే అది మాట్లాడి చిల్లరగా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజల మీద ప్రేముంటే ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అభివృద్ధి చేపట్టాలన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద ఉద్దేశ్య పూర్వకంగా అవాకులు చేవాకులు పేల్చినంత మాత్రాన ప్రజలు హర్షించరనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అధికారం ఎక్కడుంటే అక్కడ పార్టీలు మార్చి పదవులు అనుభవించే మీరు బి ఆర్ ఎస్ అధినేత పై మాట్లాడుతారా అంటూ మండిపడ్డారు. పార్టీలో ఉండే ఆదినాయకుల దగ్గర మెప్పుకోసం ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద ఏది పడితే అది నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజల్లో పలుచన అయ్యేది మైనంపల్లి మాత్రమే అన్నారు. పెద్ద నాయకుల మీద మాట్లాడితే పెద్ద నాయకులు కాలేరని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తేనే ప్రజలు గుర్తిస్తారన్నారు. తెలంగాణ ప్రజలు గొప్ప విజ్ఞత కల్గినవారని ఎవరి చరిత్ర ఏమిటో తెలంగాణా ప్రజలకు తెలుసన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించింది ఇక్కడ లక్షలాది ఎకరాల బీడు భూములకు నీళ్లు ఇచ్చేందుకని దాని ఫలితాలు కూడా ప్రజల అనుభవంలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిర్వాసితుల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మిగిలిపోయిన ప్యాకేజిలే కానీ ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కేవలం ప్రజా అవసరాల నిమిత్తమే భూసేకరణ చేపట్టిందన్నారు. నిర్వాసితులకు కూడా అన్ని విధాలుగా ఆదుకునే ప్రయత్నం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజానీకం అంతా ఏమిచ్చినా కూడా నిర్వాసితుల త్యాగానికి వెలకట్టలేమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలన్నారు. లేని పక్షంలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చే వరకు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన రాజిలేని పోరాటం సాగిస్తూనే ఉంటుందని అన్నారు.

## అనునిత్యం ప్రజలకు అందుబాటులో అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే



**మంగళవారం మన వార్త ప్రతినిధి కుత్బుల్లాపూర్ :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారిని కలిసి పలు ఆహ్వానపత్రిక, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## అట్టహాసంగా సరస్వతి బ్లాక్ కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ బతుకమ్మ ఉత్సవాలు



**వేములవాడ అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** మంగళవారం అట్ట హసంగా సరస్వతి బ్లాక్ కృష్ణవేణీ బతుకమ్మ ఉత్సవాలను విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని, ఉత్త మంగా వ్యవహరించాలని, బొడ్డమ్మ ఆరంభం నాటి నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్టు వివిధ రకాల జానపద గేయాలు, ప్రకృతి పులకరించే పాటలతో చూడచ క్కగా వేడుకలను జరుపుకుంటారని, ఊరూ వాడా తేడా లేదనుకుండ రెట్టింపు ఉత్సాహంతో పండు గను వైభవోపేతంగా నిర్వహించుకుంటారని అని అన్నారు. సమజాంలో ఐక్యత, ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ ప్రకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి గౌరీమాత కృపను పొందుతారన్నారు. బతకమ్మకు అత్యంత ప్రీతికరమైనటు వంటి గౌరీమాతను గుమ్మడి పూలతో తయారు చేసి ఆ అమ్మవారి కృపను వారి పరివారానికి నిలుపు కుంటారని తెలియజేస్తూ బతుకమ్మ పండుగ ద్వారా ప్రేమ అనురాగం చాలా వెల్లివిరిస్తుందని వారు చెప్పారు. ఎనిమిది రోజుల బతుకమ్మ వివిధ రకాల ప్రసాదాలతో ఆరాధించి అమ్మ వారి ఆశీస్సులను అధికంగా ఉండేలా చేస్తారని, ప్రత్యేకంగా అమ్మవారి శరనవరాత్రవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమనిష్టాలతో కఠిన ఉపవాసాలను పాఠించి పూజా కైంకర్యాలను నిర్వహిస్తారని, అమ్మవా రిని పది రోజులలో పది అవతారాలలో సుందరంగా అలంకరించి అమ్మవారిని సపరివారంగా సుహా సినిలందరు సుందరంగా ప్రతిష్ఠాపనకు మరియు ఆశిర్వచనానికి అట్టహాసంగా శ్రీలలి త స సహస్ర నామ పారాయణ ద్వారా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. అదే విధంగా సుమారు 150 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాటాల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలు ఆటా పాట సెంట్లర్లలో సౌరకార్యాలు కప్పించండి

## మహిళలకు ఇబ్బందులు లేకుండా ఘాట్లు సిద్ధం చేయాలి

**-ఎమ్మెల్యే కూనంనేని...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 1( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం బతుకమ్మ ఆటలు ఆడే బస్తీలు, గ్రామాలు, ప్రధాన సెంటర్లలో మున్సిపల్, గ్రామపంచాయతీ సకల సౌరకార్యాలు కల్పించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు మంగళవారం ఆదేశించారు. మున్సిపల్ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, స్థానిక పెద్దల సహకారం తీసుకొని బతుకమ్మ ఆడే సెంటర్లను గుర్తించి ఆ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీరు వంట సౌకర్యాలు కల్పించాలని మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బతుకమ్మలు వేసే ఘాట్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి ప్రమాదాలు చేటుచేసుకోకుండా నిత్యం సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలని సూచించారు. ఆకతాయిలపట్ల పొలిసు శాఖా కఠినంగా వ్యవహరించాలని, పండుగను ప్రజలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన భాధ్యతను అధికారులు విస్మరించవద్దన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**హసన్ పర్తి అక్టోబర్ 1(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామ మాజీ ఎంపీటీసీ సందెల మార్త భర్త ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి,నివాళులర్పించారు. వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనో ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ కుటుంబాన్ని 'కుడా' మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బండి రజనీ కుమార్,65వ డివిజన్ కార్పొరేట్ దివ్యరాణి,రాజు నాయక్, దేవన్నపేట బిఆర్ఎస్ నాయకులు వాసుదేవరెడ్డి, సుంచు రవీందర్,సుంచు విజయేందర్, భూపాల్ గౌడ్ తదితరులు పరామర్శించారు.

## కుత్బుల్లాపూర్ కు మెట్రో సేవలను విస్తరించాలి



**–మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,అక్టోబర్,01,(మన వార్త)** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా మహానగర ప్రజలకు తన సేవలను అందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఫేజ్ –2 లో కుత్బుల్లాపూర్ కు మెట్రో సేవలను విస్తరించాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బేగంపేట్ లోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ఎంతోమంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతూ దేశంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైల్ సంస్థగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైల్ ను విస్తరించాలని భావిస్తున్న ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మెట్రో రైల్ ఫేజ్ –2 విస్తరణలో కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని ప్రాధాన్యతను ఇవ్వాలని..భాగ్యనగరానికి ఉత్తర దిక్కున అతివేగంగా అభివృద్ధి చెందుతున్న కుత్బుల్లాపూర్ ప్రాంతం నుంచి లక్షలాదిమంది ఉద్యోగులు నగరంలోని వివిధ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సికింద్రాబాద్ కు మెట్రో రైల్ ను ఏర్పాటు చేస్తూ నూతన మెట్రో లైన్ లను ఏర్పాటుచేయాలి.కాబట్టి హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా కుత్బుల్లాపూర్ కు మెట్రో రైల్ విస్తరణ ను చేపట్టి ప్రజలు సుదూర ప్రాంతాలకు వేగంగా చేరుకునేలా చూడాలని వినతి పత్రంలో కోరారు. మెట్రో ఎండీ ని కలిసి వారిలో ఎమ్మెల్యే పాటుగా దుందిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,పుప్పాల భాస్కర్,పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**–ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి..**

**–రెండు పడక గదులు పంపిణీ చేయాలి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి ..**

**–వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ..**




**హన్మకొండ అక్టోబర్ 1(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన



వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిహెచ్ఎంసి కమీషనర్ అశ్విని తనాజీ వాకాడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయానికి ఆనవాలు బతుకమ్మ



**హసన్ పర్తి అక్టోబర్ 1(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులోని ఆక్సిలియం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ స్వర్ణలత జ్యోతి ప్రజ్వలన చేసి మొట్టమొదటిసారిగా మా పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయాల పట్ల ఆసక్తి అభిరుచి పెంపొందించాలని తరగతుల వారిగా బతకమ్మ పోటీలు నిర్వహించడం జరిగిందని ,విద్యార్థులు తీరకపువ్వుతో బతుకమ్మను పేర్చి పాఠశాల యజమాన్యం ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు బతుకమ్మ చుట్టు జానపద గీతాలకుచిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా నృత్యం చేశారు. ఆక్సిలియం పాఠశాల లో బతుకమ్మ సంబరాలు మొదటిసారి జరిపినందుకు సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు సిస్టర్ స్వర్ణలత అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు బతుకమ్మ సంబరాలు ముగిసిన వెంటనే పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించారు.

# కార్యాకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



**–వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు...**

**వేములవాడ అక్టోబర్ 01( మన వార్త ప్రతినిది దెబ్బటి ప్రవీణ్ )** వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త చెట్టిపల్లి సాయి కుమార్ ప్రమాదవశాత్తు మరణించగా అతని తల్లిదండ్రులైన చెట్టిపల్లి లక్ష్మీ–వెంకటేశం గార్లకు 2,00,000/– రూపాయల చెక్కును వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చలిమెడ లక్ష్మీనరసింహారావు టీఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రమాదంలో మరణించిన టిఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు ఆదుకునేందుకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఏర్పాటు చేయడంతో వారి కుటుంబాలకు కొంత ఆర్థిక ఆసరా లభిస్తుందనది.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటుంది.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల రవి, సీనియర్ నాయకులు గడ్డం హనుమాన్లు ,వెల్మ బాల్ రెడ్డి స్థానిక తాజా మాజీ సర్పంచ్ తంపుల సుమన్,పండుగ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కచ్చు పరశురాములు, నాయకులు జంగం చంద్రమౌళి,పండుగ రాజయ్య,నాగరాజు, శ్రీకాంత్,తిరుపతి,శంకర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యోదయ పాఠశాలలో బతకమ్మ సంబరాలు..



**జమ్మికుంట, అక్టోబర్ 01( మన వార్త ప్రతినిధి):** ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, అధ్యాపకులు బతుకమ్మలతో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ యెబూసి రామస్వామి, డైరెక్టర్ జ్యోతి, ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు.ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని,తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని చెప్పారు. ప్రేమానురాగాలకు ప్రతీక అని, ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు.మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో కృష్ణాష్టమి,బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని చెప్పారు.విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విశిష్టత తెలియాల్సిన అవసరం ఉందని బతుకమ్మ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో విద్యార్థులు పాటలు పడుతూ ఆటాలు ఆడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామస్వామి డైరెక్టర్ జ్యోతి, ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విలువలు కలిగిన జర్నలిజంతో సమాజానికి మేలు



**– టీయుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్2,(మనవార్త)** విలువలు కలిగిన జర్నలిజం తోనే సమాజం మనుగడ సాధిస్తుందని, మెరుగైన సమాజం కోసం పాత్రికేయులు నిరంతరం కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయుడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు గౌడ్ అన్నారు. మంగళవారం ఉమ్మడి శామీర్ పేట్ మండల మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం మండల కేంద్రంలోని ఓ రిసార్ట్స్ లో అధ్యక్షుడు రాజీగళ్ల భూపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా టీయుడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేయడంలో పత్రికా రంగం ప్రముఖ పాత్ర వహిస్తోందని, సమాజ మనుగడకు మీడియా రంగం కీలకంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అందించే ఇళ్ల పట్టాల విషయమై పలు విలువైన సలహాలు సూచనలు చేశారు.అనంతరం ఉమ్మడి శామీర్ పేట మండల విలేకరుల ఇండ్ల పట్టాల దరఖాస్తులు శామీర్ పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూపాల్ ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు డి కృష్ణ, ఉపాధ్యక్షులు బి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కోశాధికారి క్యాతం రవి, వివిధ పత్రికల పాత్రికేయులు రమేష్,రవీందర్ గౌడ్, భుపేందర్, ప్రభాకర్, శ్రవణ్, మధు, కార్తిక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ కార్పొరేషన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు



**– అనుమతులు రెండంతస్తులకు నిర్మాణాలు మాత్రం నాలుగు,ఐదు అంతస్తులు...**

**– మొద్దు నిద్రలో మున్సిపల్ అధికారులు...**

**– రోజు రోజుకి శృతిమించుతున్న అక్రమ నిర్మాణాలు...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్2,(మనవార్త)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలోని పోచారం మున్సిపల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. అనుమతులు రెండంతస్తులకు ఉంటే నాలుగు, ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారు. అడిగే వారు లేక అక్రమ నిర్మాణాలు పుట్టకొడుగుల్లాగా వెలుస్తున్నాయి. అక్రమ నిర్మానాలపై పట్టించుకోవాల్సిన అధికారులు లక్షల్లో జేబులు నింపుకొని అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వల్ల అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని యన్నంపేట్ లో అనుమతులకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణం యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీ తమకేమీ పట్టనట్లుగా అధికారుల మౌనంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణానికి పోచారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్,అధికారులు లక్షల్లో ముడుపులు అందుకున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. అధికారులు సామాన్యుల ఇల్ల నిర్మాణాలను కూల్చివేస్తున్నారని కానీ, డబ్బు,అధికార బలం ఉన్న నిర్మాణదారుల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో స్థానిక మున్సిపాలిటీలోని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ చర్య తీసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయండి: కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్



**– అక్రమ నిర్మాణంపై పోచారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్2,(మనవార్త)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పరిధిలోని పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో భారీగా అక్రమ నిర్మాణం వరంగల్ హైవే సర్వీస్ రోడ్డు సర్వే నెంబర్28 ప్లాట్ నెంబర్24 అన్నోజిగూడలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచారం మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్ పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అనేది పేదలకేనా బడా బాబులకు ఉన్నవారికి వర్తించవా కళ్ళముందే ఇంత పెద్ద అక్రమ నిర్మాణం ఉన్నా అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. అక్రమ నిర్మాణాలతో బహుళ అంతస్తులు నిర్మిస్తున్న సదర్ ఇంటి యజమాని ఒక అడుగు ముందుకు వేసి ఇంటి నెంబర్ కోరుతున్నారని దయచేసి ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ ను కోరారు.